ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 07.01.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్ర బడ్జెట్ లో ప్రకటించిన 852 కి పైగా ప్రాజెక్టుల అమలు కోసం ఆర్థిక వ్యవహారాల శాఖ మూడేళ్ల ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం (PPP) ప్రాజెక్ట్ పైప్‌లైన్‌ను రూపొందించింది.

2. ఈ ఏడాది రబీ కాలంలో దేశంలో ఇంతవరకు 634 lakh hectare లలో నాట్లు వేసినట్లు వ్యవసాయ మంత్రిత్వ శాఖ తెలియచేసింది.

3. దట్టమైన పొగమంచు కారణంగా దేశ వ్యాప్తంగా రైలు సేవలకు పలు చోట్ల అంతరాయం కలుగుతోంది.

ఇండియన్ సూపర్ లీగ్ ఫుట్ బాల్ టోర్నమెంట్ feb 14 న ప్రారంభమౌతుందని క్రీడల శాఖ మంత్రి మనసుఖ్ మాండవ్య చెప్పారు.

**PPP**

కేంద్ర బడ్జెట్ 2025-26 ప్రకటనల అమలును దృష్టిలో ఉంచుకుని, ఆర్థిక వ్యవహారాల శాఖ మూడేళ్ల ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం ( PPP) ప్రాజెక్ట్ పైప్‌లైన్‌ను రూపొందించింది. కేంద్ర మౌలిక సదుపాయాల మంత్రిత్వ శాఖలు, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో మొత్తం 17 లక్షల కోట్ల రూపాయలకు పైగా ఖర్చుతో చేపట్టనున్న 852 ప్రాజెక్టులు ఈ పైప్‌లైన్‌లో ఉన్నాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. పెట్టుబడిదారులు, డెవలపర్లు, ఇతర

భాగస్వాములు సమాచారంతో కూడిన ప్రణాళికలు పెట్టుబడి నిర్ణయాలు తీసుకోవడానికి వీలుగా ఈ పైప్‌లైన్ ముందస్తు స్పష్టతను ఇస్తుందని పేర్కొంది.

NSD

**VAISHNAW - AI IMPACT SUMMIT**:

వచ్చే నెలలో భారతదేశంలో 'గ్లోబల్ AI ఇంపాక్ట్ సమ్మిట్' నిర్వహించనున్నట్లు కేంద్ర ఎలక్ట్రానిక్స్ ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. రాజస్థాన్ రీజినల్ AI ఇంపాక్ట్ సమ్మిట్-2026ను ఉద్దేశించి వర్చువల్‌గా ప్రసంగిస్తూ... గతంలో బ్రిటన్, దక్షిణ కొరియా ఫ్రాన్స్‌లలో జరిగిన ఈ అంతర్జాతీయ సదస్సు ఈసారి భారతదేశంలో జరుగుతోందని ఆయన తెలిపారు. ఈ సదస్సు ఏర్పాట్లలో భాగంగా దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ప్రాంతీయ AI సదస్సులు నిర్వహిస్తున్నట్లు వైష్ణవ్ పేర్కొన్నారు. రాబోయే ఏడాదిలో పది లక్షల మంది యువకులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు AI నైపుణ్యాలలో శిక్షణ పొందుతారని మంత్రి తెలిపారు. భారతదేశం AI రంగంలో సుమారు 70 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడులను పెట్టనుందని, 'ఇండియా AI మిషన్'లో భాగంగా అనేక కొత్త ప్రయోగాలు, అప్లికేషన్లు సాంకేతిక అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టనున్నట్లు అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.

**BYTE ... ASHWINI**

NSD

**MORN. RABI CROP DATA**:

ఈనెల 2వ తేదీ నాటికి దేశ వ్యాప్తంగా రబీ పంటల సాగు 634 లక్షల హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో జరిగినట్లు వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. గత ఏడాదితో పోలిస్తే ఈ సీజన్‌లో రబీ సాగు గణనీయమైన వృద్ధిని కనబరిచిందని, మొత్తం సాగు విస్తీర్ణం 16 లక్షల హెక్టార్లు పెరిగిందని మంత్రిత్వ శాఖ పేర్కొంది. గోధుమలు 312 లక్షల హెక్టార్లలో, వరి 42 లక్షల హెక్టార్లలో సాగయ్యాయి. పప్పుధాన్యాల సాగు కూడా పెరిగింది; గత ఏడాది ఇదే సమయానికి 130 లక్షల హెక్టార్లుగా ఉన్న సాగు విస్తీర్ణం, ఈసారి 140 లక్షల హెక్టార్లకు చేరుకుంది. వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ విడుదల చేసిన పురోగతి నివేదిక ప్రకారం, 'శ్రీ

అన్న' (చిరుధాన్యాలు), ఇతర ముతక ధాన్యాలు 55 లక్షల హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో సాగయ్యాయి. నూనెగింజల సాగు విస్తీర్ణం 86 లక్షల హెక్టార్లను దాటింది.

NSD

## GOYAL:

'వికసిత్ భారత్' నిర్మాణానికి, దేశ సామాజిక, ఆర్థిక భవిష్యత్తును పటిష్టపరచడానికి **పోషకాహార లోపాన్ని ( Malnutrition)** నిర్మూలించడం అత్యవసరమని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి **పీయూష్ గోయల్** అన్నారు. న్యూఢిల్లీలో నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ నిర్వహించిన పోషకాహార సిఎస్ఆర్ ( CSR) కాన్క్లేవ్‌లో ఆయన ప్రసంగించారు. పోషకాహార లోపం అనేది ఒక సంక్లిష్టమైన సవాలని, దీనిని ఎదుర్కోవడానికి సమన్వయంతో కూడిన చర్యలు అవసరమని ఆయన పేర్కొన్నారు. వ్యాపార సంస్థలు తమ **కార్పొరేట్ సామాజిక బాధ్యత ( CSR)** ద్వారా సామాజిక ప్రభావం చూపేందుకు, ముఖ్యంగా పోషకాహార లోపాన్ని అరికట్టేందుకు ఇది ఒక గొప్ప అవకాశమని చెప్పారు. దీనిపై పోరాటం ప్రభుత్వం, కార్పొరేట్ సంస్థలు వ్యక్తులందరి ఉమ్మడి జాతీయ బాధ్యత అని ఆయన ఉద్ఘాటించారు. పోషకాహార లోపం తరచుగా పుట్టుకకు ముందే ప్రారంభమవుతుందని మంత్రి గుర్తుచేశారు. గర్భిణీ స్త్రీలకు చిన్నారులకు ప్రారంభ దశలో సరైన ఆహారం అందించడం వల్ల వారి దీర్ఘకాలిక ఆరోగ్యం మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

NSD

## S JAISHANKAR LUXEMBOURG

భారత్-లక్సెంబర్ సంబంధాలు ఒక సుదీర్ఘ ప్రయాణమని, లక్సెంబర్‌ను భారత్ ఒక ముఖ్యమైన భాగస్వామిగా చూస్తోందని విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. లక్సెంబర్ విదేశాంగ మంత్రి హవియర్ బెటెల్‌తో జరిగిన సమావేశంలో, భారత్-యూరోపియన్ యూనియన్ సంబంధాలను బలోపేతం చేయడంలో లక్సెంబర్ చూపుతున్న చొరవకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జైశంకర్ లక్సెంబర్ గ్రాండ్ డ్యూక్ గియోమ్‌ను కూడా కలిసి రాష్ట్రపతి

ద్రౌపది ముర్ము తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు లక్సెంబర్ ప్రధానమంత్రితో సమావేశం అయిన మన విదేశాంగ మంత్రి ఆర్థిక సేవలు, పెట్టుబడులు, సాంకేతిక ఆవిష్కరణలలో పరస్పర సహకారంపై చర్చించారు.

NSD

**JITENDRA- CSIR MEETING**:

శాస్త్రీయ కార్యక్రమాలు ఉపాధి కల్పనకూ సమాజ శ్రేయస్సుకు ఎంతవరకు దోహదపడుతున్నాయో, వాటి వాస్తవ ప్రభావాన్ని అంచనా వేసి ప్రజలకు వివరించాలని కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి **డాక్టర్ జితేంద్ర సింగ్** తెలిపారు. న్యూఢిల్లీలో కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (**CSIR**) ఉన్నత స్థాయి సమీక్షా సమావేశానికి అధ్యక్షత వహించిన సందర్భంగా మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రయోగశాలల్లో జరిగే ఆవిష్కరణలు సామాన్య ప్రజలకు ఏ విధంగా ప్రత్యక్ష ప్రయోజనాలను అందిస్తున్నాయో తెలియజేయడంపై దృష్టి సారించాలని డాక్టర్ సింగ్ స్పష్టం చేశారు. శాస్త్రీయ పరిశోధనలు కేవలం ప్రయోగాలకే పరిమితం కాకుండా **ఉద్యోగాలు, స్టార్టప్‌లు సామాజిక ప్రయోజనాలుగా** మారాలని ఆయన నొక్కి చెప్పారు. దేశవ్యాప్తంగా ఉన్న 37 CSIR ప్రయోగశాలలు తమ విజయాలను మీడియా, పరిశ్రమలు స్థానిక వర్గాలతో నేరుగా పంచుకోవడంలో చురుకైన పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు.

NSD

**INDIA ENERGY WEEK:**

ఇండియా ఎనర్జీ వీక్ 2026 ఈ నెల 27 నుండి గోవాలో ప్రారంభం కానుంది. సురక్షితమైన, స్థిరమైన ఇంధన భవిష్యత్తును ముందుకు తీసుకెళ్లడానికి ప్రభుత్వ నాయకులు, పరిశ్రమల కార్యనిర్వాహకులు ఆవిష్కర్తలను ఈ నాలుగు రోజుల కార్యక్రమం ఒకే వేదిక పైకి తీసుకురానుంది. ఈ కార్యక్రమం ఇంధన భద్రతను బలోపేతం చేయడం, పెట్టుబడులను ప్రోత్సహించడం డీకార్బనైజేషన్ ( కర్బన ఉద్గారాల తగ్గింపు) కోసం ఆచరణాత్మక మార్గాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారిస్తుందని పెట్రోలియం ఖనిజ వాయువు మంత్రిత్వ శాఖ

తెలియచేసింది. అమెరికా, యూరప్, మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా ఆసియా-పసిఫిక్ ప్రాంతాల నుండి ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని భావిస్తున్నారు.

NSD

**IMD-TRAIN DELAY**:

ఢిల్లీ, పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఉత్తరప్రదేశ్ తూర్పు రాజస్థాన్‌లలో రేపు అత్యంత దట్టమైన పొగమంచు అలుముకుంటుందని భారత వాతావరణ శాఖ (IMD) తెలియచేసింది. బీహార్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లడఖ్, గిల్గిత్-బాల్టిస్తాన్, ముజఫరాబాద్ మధ్యప్రదేశ్‌లలో కూడా దట్టమైన పొగమంచు నెలకొంటుంది. ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్, సిక్కిం, పశ్చిమ రాజస్థాన్ ఈశాన్య రాష్ట్రాల్లోనూ ఇదే విధమైన వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది. వీటితో పాటు ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, విదర్భ ప్రాంతాల్లో తీవ్రమైన చలి నెలకొంటుందని తెలియచేసింది. దేశంలోని పలు ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కారణంగా రైలు సర్వీసులకు అంతరాయం కలిగింది. ఢిల్లీకి రావాల్సిన 18కి పైగా రైళ్లు దృగ్గోచరత తగ్గిపోవడంతో ఆలస్యంగా నడుస్తున్నట్లు భారతీయ రైల్వే తెలిపింది.

NSD

**ONDC**

భారత పురావస్తు శాఖ (ASI) 170కి పైగా కేంద్ర రక్షిత స్మారక చిహ్నాలు మ్యూజియంల కోసం 'ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్' (ONDC) ద్వారా ఆన్‌లైన్ టికెట్ బుకింగ్‌ను అందుబాటులోకి తెచ్చింది. ASI టికెటింగ్ వ్యవస్థను ఓపెన్ డిజిటల్ నెట్‌వర్క్‌తో అనుసంధానించడం ద్వారా పౌరులు, పర్యాటకులు వివిధ యాప్‌ల ద్వారా టికెట్లు బుక్ చేసుకోవచ్చని సాంస్కృతిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇది పారదర్శకతను పెంచడంతో పాటు ప్రజలకు సౌకర్యవంతమైన సేవలను అందిస్తుంది. ONDC యాప్‌ల ద్వారా టిక్కెట్లు బుక్ చేసుకునే భారతీయులకు 5 రూపాయలు, విదేశీయులకు 50 రూపాయల తగ్గింపు

యథావిధిగా వర్తిస్తుంది. దీనివల్ల క్యూ లైన్లలో వేచి ఉండాల్సిన అవసరం లేకుండా వేగంగా ప్రవేశం లభిస్తుంది.

NSD

**MANDAVIYA-ISL**:

ఇండియన్ సూపర్ లీగ్ ( ISL) foot ball టోర్నమెంట్ ఫిబ్రవరి 14 నాడు ప్రారంభం కానుందని కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ ప్రకటించారు. గత ఆరు నెలల్లో భారతీయ ఫుట్ బాల్ రంగంలో నెలకొన్న సంక్షోభం దీనితో అంతం కానుంది. అఖిల భారత ఫుట్బాల్ సమాఖ్య ప్రతిపాదించిన ఆర్థిక ప్రతిపాదనల పై విభేదాలతో ఆరు నెలల పాటు ఈ టోర్నమెంట్ వాయిదా పడింది.

**BYTE ... MANDVAIYA**

NSD

Department of Economic Affairs has created a three-year Public Private Partnership (PPP) project pipeline in view of the implementation of the announcement made in the Union Budget 2025-26. The Ministry of Finance said, the project pipeline comprises 852 projects across Central Infrastructure Ministries and States and Union Territories with a combined total project cost of over 17 lakh crore rupees. It added that the pipeline provides early visibility of potential PPP projects to enable investors, developers and other stakeholders to undertake more informed planning and investment decisions.

**GAURAV EP-I 06-01-2026**

**FUR REV. VAISHNAW - AI IMPACT SUMMIT**

Union Minister for IT and Information and Broadcasting Ashwani Vaishnaw today launched AI skilling programme to impart AI skilling to ten lakh youth across the country. He launched this programme while virtually addressing an Artificial Intelligence Conference held in Rajasthan's Jaipur. Mr Vaishnaw said that within a year, ten lakh young people and small entrepreneurs will receive AI skills under this initiative. He said Artificial Intelligence, AI, is emerging as a transformative force across sectors such as healthcare, education, agriculture, manufacturing, governance, and

infrastructure. He said that AI is not just a technology of the future but a powerful tool that is already reshaping human life and work patterns. Mr. Vaishnaw has announced that the Global AI Impact Summit will be held in **New Delhi** next month. He said, the AI Impact Summit, which was previously held in the UK, South Korea, and France, is now being held in India this time. He added that as part of the preparations of Global AI Summit, regional AI summits are being held in all states of the country. Mr Vaishnaw informed that recently, several such summits were held in Meghalaya and Odisha, and today at Jaipur in Rajasthan. Mr Vaishnaw highlighted that India is witnessing an investment of approximately 70 billion dollars in AI, which is a very significant investment. This IndiaAI Mission involves several new experiments, new applications, and new technology development projects.

(Byte - Ashwini Vaishnaw)

<><><><>**DR JITENDRA DWIVEDI/ JAIPUR/ MAIL/DIPENDRA/ANAND/1958 HRS.**

**<><><>**

Archaeological Survey of India (ASI) has enabled online ticket booking for over 170 centrally protected monuments and museums on the Open Network for Digital Commerce (ONDC). The Ministry of Culture said that by integrating ASI's ticketing system onto an open digital network, citizens and tourists can book tickets through different applications. This improves accessibility and convenience, while strengthening the transparent and efficient delivery of public services through interoperable digital systems. It added that visitors booking tickets for ASI Monuments through ONDC-enabled applications can continue to enjoy existing benefits like five rupees discount for Indian visitors and fifty rupees for foreign nationals. Online booking also enables visitors to bypass physical ticketing queues at monuments and museums, ensuring faster and smoother entry.

**<><><>**

External Affairs Minister S Jaishankar has said that India-Luxembourg relations have come a long way and India sees Luxembourg as a very important partner. In his opening remarks during his meeting with Luxembourg's Foreign Minister, Xavier Bettel, Dr Jaishankar thanked Luxembourg for being an advocate of deepening ties between India and European Union. Dr Jaishankar also called on Grand Duke Guillaume of Luxembourg and conveyed the greetings of President Droupadi Murmu.

The External Affairs Minister said he valued his positive sentiments for India, and for deepening the bilateral partnership.

Earlier, the External Affairs Minister met Luxembourg Prime Minister Luc Frieden. In a social media post, Dr Jaishankar said they discussed growing cooperation between India and Luxembourg in financial services, investments, technology and innovation. He thanked the Luxembourg Prime Minister for his support for stronger India - EU ties.

**GAURAV EP-I 6.01.2026**

**GOYAL - MALNUTRITION**

Union Minister of Commerce and Industry Piyush Goyal today said that eliminating malnutrition is essential for building a Viksit Bharat and securing the country's long-term social and economic future. Addressing a CSR Conclave on Nutrition organised by the National Dairy Development Board in New Delhi, Mr Goyal said that malnutrition is a complex challenge that requires coordinated action. He said, Corporate Social Responsibility provides a unique opportunity to link business with social impact, particularly in addressing malnutrition. He emphasised that the fight against malnutrition must be pursued as a collective national responsibility, involving government, corporates, communities and individuals.

(**BYTE - Piyush Goyal)**

The Minister underscored the central role of the Ministry of Women and Child Development in addressing the root causes of malnutrition. He said that ensuring proper nutrition during pregnancy and early childhood is crucial, as malnutrition often begins even before birth. Mr Goyal noted that adequate nutrition for pregnant women and children during their formative years significantly improves long-term health outcomes.

**<><>DIPENDRA/1743 HRS**

**GAURAV EP I 6.1.26**

**JITENDRA- CSIR MEETING**

Science and Technology Minister Dr Jitendra Singh today said that scientific programmes must increasingly be assessed and communicated in terms of their real-world impact, including contribution to employment generation and societal well-being. The Minister said this while chairing a high-level review meeting of the Council of Scientific and Industrial Research, CSIR in New Delhi. During the meeting, Dr Singh highlighted

that focus should be on conveying how laboratory-led innovations are translating into tangible benefits on the ground. The Minister also stressed that scientific research must translate into jobs, startups and societal benefit. Dr Singh also called upon all the 37 laboratories of CSIR across the country to play a proactive role in showcasing their achievements by engaging directly with media, stakeholders, industry, and local communities.

**<><>RISHU/SUPARNA/1833**

**GAURAV EP-I 06.01.2026**

**INDIA ENERGY WEEK**

India Energy Week 2026 will be organised in Goa from 27th of this month. The four days event will bring together government leaders, industry executives and innovators to advance a secure, sustainable and affordable energy future. Petroleum and Natural Gas Ministry said, the event will focus on strengthening energy security, catalysing investment and advancing practical and scalable pathways for decarbonisation. The delegations from the Americas, Europe, the Middle East, Africa and the Asia-Pacific region are expected to participate in the programme. According to the International Energy Agency’s World Energy Outlook 2025, India alone is projected to account for more than 23 per cent of global incremental energy demand by 2050, largest for any country. India has continued to strengthen domestic exploration and infrastructure to enhance long-term energy security. Petrol retail outlets have expanded from around 52 thousand in 2014 to over one lakh in 2025.

**<><>DIPENDRA/1649 HRS**

**TRIPTI MP-II 07-01-26**

**MANDAVIYA-ISL**

Union Sports Minister Mansukh Mandaviya has announced that the Indian Super League will kick off on 14 February, bringing an end to a six-month crisis that brought Indian football to a standstill.

The ISL, which used to start in September, will feature all 14 clubs, including Mohun Bagan and East bengal, which were opposed to the financial model suggested by the All India Football Federation. Mr Mandaviya made the announcement after a joint meeting involving the government, the All India Football Federation and club representatives.

The league will be played on a home-and-away basis and will feature 91 matches. Final scheduling and logistics will be worked out by the clubs

in the coming weeks.

AIFF President Kalyan Chaubey has said, the second division I-League will also restart around the same time, with all 11 clubs taking part in a shortened format of 55 matches.

Mr Chaubey added that a Governing Council Board will be set up to manage both leagues and will be empowered to take commercial decisions.

The ISL season had been on hold after AIFF's commercial partner, Football Sports Development Limited, suspended operations in July amid uncertainty over the Master Rights Agreement, which expired in December last year. A subsequent tender for a new partner failed to attract any bids.

<<>> PTI/ 0655

**GAURAV EP-I**

**06.01.2025**

**IMD-TRAIN DELAY**

The India Meteorological Department, IMD has forecast dense to very dense fog over Delhi, Punjab, Haryana, Chandigarh, Uttar Pradesh and East Rajasthan tomorrow. Dense fog conditions will prevail over Bihar, Himachal Pradesh, Jammu and Kashmir, Ladakh, Gilgit-Baltistan, Muzaffarabad and Madhya Pradesh. Similar conditions will exist over Uttarakhand, West Bengal, Sikkim, West Rajasthan and North-eastern states. The Met Department has also predicted cold wave conditions over Chhattisgarh, Jharkhand and Vidarbha. Squally weather conditions are expected along and off Sri Lanka coast, over many parts of southwest Bay of Bengal and adjoining, and many parts of southeast Bay of Bengal.

Meanwhile, dense fog conditions have disrupted train services in several parts of the country, affecting the movement of several trains. According to Indian Railways, more than 18 Delhi-bound trains are running late due to low visibility conditions. Passengers have been advised to check the latest status of their trains before reaching the station to avoid inconvenience and delays.

**<><>RISHU/2028 HRS**